# 7

# ఇమ్మానుయేలు ప్రత్యక్షత

## (యెషయా 9:1-7)

బాధ గాఢాంధకారము మరియు వేదనతో 8వ అధ్యాయం ముగుస్తుంది (22 వచనం), కాని 9వ అధ్యాయం నూతన దినం ఉదయించడంతో ప్రారంభమవుతుంది (1–5 వచనాలు) గతంలోవున్న నిరుత్సాహం దారుణమైన పరిస్థితులు ఎంతో మహిమోన్నతమైన వెలుగు మయ పరిస్థితి చోటుచేసుకొను రీతిగా మారుతాయి (1, 2 వచనాలు). ఇది మెస్సీయా రాకను గురించి సూచనలిస్తుంది (మత్తయి 4:12–16) అంటే ఆయన పరిపాలన సదరు ఆశీర్వాదాలు దీవెనల గురించిన వాస్తవాలు గురించి ఆ దినం ఎంతో విస్తారమైన అద్భుతమైన కోతగా వుంటుంది (3 వచనం), దౌర్జన్యం చేయువాని మీద విజయం సాధించిన దినమది (4, 5 వచనాలు).

ఈ నిరీక్షణా మాటల్లో యెషయా ప్రవచనాత్మక బావం ఎలా కనిపిస్తుందంటే అతడు మెస్సీయా రాకలో ఆయన స్థాపించే శాంతి సమాధానాలుగల దినాలను గురించి వెల్లడి చేస్తున్నాడని అర్థమవుతుంది. John Willis గారితో[1] సహా కొందరు వాఖ్యానకర్తలు దీన్ని మెస్సీయాకు సంబంధించిన వాక్య భాగంగా గుర్తించారు. ఎందుకంటే, అది క్రొత్త నిబంధనలో ఆ విధముగా ప్రస్తావించబడలేదు. John Willis దీన్ని, యెషయా 9:6, 7లో భాగానికి సరిపోల్చడం ఎంతైనా సరైందని భావిస్తున్నాడు, అనగా క్రీస్తు అనుకరణగా వుందంటున్నాడు "ఇది లేఖన భాగాలకు రెండో విధంగా అర్థాన్ని ఆపాధించ వచ్చెననియు, ఒక పాత నిబంధనలో వ్యక్తి క్రీస్తుతో పోల్చబడినట్లు, లేదా ప్రవచనం రెండవమారు నెరవేరబడిందనియు భావించ బడింది."[2] మరో విధముగా చూచినట్లయితే Jack P. Lewis ఏమంటున్నాడంటే "గతంలో రబ్బీలు అనగా ఆధునిక క్రైస్తవుల యొక్క అభిప్రాయం ఈ యెషయాకు చెందిన వాక్యభాగం మెస్సీయాకు సంబంధించినది"[3] అని. మధ్య యుగంలోని యూదా వ్యాఖ్యానకర్తలు మాత్రమే వాక్య భాగాన్ని హిజ్కియాకు సంబంధించినట్లుగా ఉందని స్పష్టం చేస్తున్నారు, అది క్రైస్తవులకు వ్యతిరేకంగ అనిపిస్తుంది కాబట్టి.[4]

6 మరియు 7 వచనాలు హిజ్కియాకుగాని, మరేయితర యూదా రాజులకు గాని సంబంధించినవి అనడం అంత సబబుగా అనిపించడం లేదు. దీనికి అతి దగ్గరగాను స్పష్టంగాను వున్నది అనడానికి మంచి రుజువును క్రీస్తుకే ఆపాదిస్తూ కొంతమంది నిర్ధారిస్తున్నారు.[5]

### గొప్ప వెలుగు (9:1–5)

అయినను వేదనపొందిన దేశముమీద మబ్బు నిలువ లేదు
పూర్వకాలమున ఆయన జెబూలూను దేశమును నఫ్తాలి దేశమును అవమానపరచెను
అంత్యకాలమున ఆయన సముద్ర ప్రాంతమును, అనగా
యొర్దాను అద్దరిని అన్యజనుల గలిలయ ప్రదేశమును మహిమగలదానిగా చేయుచున్నాడు.
చీకటిలో నడుచు జనులు గొప్ప వెలుగును చూచు చున్నారు

మరణచ్ఛాయగల దేశనివాసులమీద వెలుగు ప్రకాశించును.
నీవు జనమును విస్తరింపజేయుచున్నావు
వారి సంతోషమును వృద్ధిపరచుచున్నావు
కోతకాలమున మనుష్యులు సంతోషించునట్లు
దోపుడుసొమ్ము పంచుకొనువారు సంతోషించునట్లు
వారు నీ సన్నిధిని సంతోషించుచున్నారు.
మిద్యాను దినమున జరిగినట్లు వాని బరువు కాడిని నీవు విరిచియున్నావు
వాని మెడను కట్టుకట్లను వాని తోలువాని కొరడాలను విరిచియున్నావు
యుద్ధపుసందడిచేయు యోధులందరి జోళ్లను
రక్తములో పొరలింపబడిన వస్త్రములును అగ్నిలో వేయబడి దహింపబడును.

హెబ్రీయుల బైబిల్ ప్రకారము చూచినట్లయితే 9:1లోని భాగం 8:23కు సరిపోతుంది. గమనించినట్లయితే, పురాతన ప్రతుల్లో అధ్యాయాలుగా గాని వచనాలుగా గాని విభజించబడలేదు. ఇక్కడ మాత్రం 9వ అధ్యాయంలోనే అది సాధ్యపడుతుంది ఎందుచేతననగా 2వ వచనం ముందుకు కొనసాగుచూ ఆ దేశాన్ని గురించి పరిచయం చేయబడింది కాబట్టి.

జెబూలూను, నఫ్తాలి కర్మెలు పర్వతమునకు ఉత్తరంగా యున్నవి అవి కొండ జాతులకు సంబంధించిన పరిగణాలు గలిలయా సముద్రానికి దక్షిణంగా వున్నాయి. యెషయా కాలంలో ఈ ప్రాంతమంతా మిశ్రమ జనాంగంగావున్నారు. ఈ ప్రదేశాన్ని "అన్యజనుల గలిలయ" అని ప్రత్యేకించారు. నజరేతు అనునది యేసు యొక్క బాల్యంలో వున్న ప్రాంతం ఇది క్రొత్త నిబంధన కాలంలో అది ఈ భూభాగంలో యున్నది. ఒక నిరీక్షణ ఉన్నతమైన సమయంలో అన్యజనులు పని కలిగి యున్నారు అన్న విషయం నూతనంగా యిక్కడ చెప్పడం ఎంతైన మంచిది.[6]

"నడుచుట" మరియు "జీవించుట" అనే మాటలు హెబ్రీ భాషలో స్థిరమైనవిగా, ముగించిన చర్యకు సూచనగా మిగిలియున్నవి. దీన్ని "పరిపూర్ణ ప్రవచనాత్మకం" అని వివరించవచ్చు. ఈ పనులు లేక చర్యలు తప్పక జరిగి తీరుతాయి. ఎందుచేతనంటే దానికి దేవుడే దాన్ని క్రియా రూపానికి నడుపువాడు, నికరం చేయువాడు అందువల్ల ఈ కార్యాలు యిప్పటికే జరిగిపోయాయి ముగిశాయి అని గ్రహించాలి. ఇది దేవుని దృక్పథంలో గ్రహించతగినది ఎందుకంటే ఆయనకు "ప్రియులారా, ఒక సంగతి మరచిపోకుడి. ఏమనగా ప్రభువు దృష్టికి ఒక దినము వెయ్యిసంవత్సరములవలెను, వెయ్యిసంవత్సరములు ఒక దినమువలెను ఉన్నవి" (2 పేతురు 3:8).

"వెలుగు వారిమీద ప్రకాశిస్తుంది" యోహాను సువార్తకు పరిచయం ప్రారంభంలోనే (1:1-18) యేసును గూర్చి తెల్పుచున్నది "అది ఎఫ్రాయిముకును షోమ్రోను నివాసులకును ప్రజల కందరికి తెలియవలసియున్నది" (9 వచనం). యేసు కూడ యిక్కడ యిలా తెల్పినాడు, "నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగుగలిగి యుండునని వారితో చెప్పెను" (యోహాను 8:12). Edward J. Young యిలా అన్నాడు యేసు, చేసి ముగించిన పరిపూర్తి చేసిన కార్యము మరియు ఆయన తీసుకొని వచ్చే ఆశీర్వాదాలు అన్ని కూడ ఒక్క లక్షణాన్ని ఒకే ఒక్క మాటను స్పష్టం చేస్తుంది అది "వెలుగు."[7]

3వ వచనం వెలుగునుండి వెలువడే వివరాలు 2వ వచనంలోనే వివరించబడింది. విస్తారమైన పంట లభించినందువలనను, శత్రువుపై విజయం ఒకరికి లభించినందువలనను

ఎక్కడ లేని సంతోషం ఆనందం విరబూసింది.

J. Alec Motyer గారు 4 మరియు 5 వచనాల నుండి రెండు చారిత్రాత్మక వాస్తవాలను గ్రహింపుకు తీసుకొని వస్తున్నాడు. మొదటిగా ఐగుప్తు బానిసత్వం గురించి జ్ఞాపకానికి తీసుకొనివస్తాడు, "కాడి," "భారము," "భయము," మరియు "దౌర్జన్యము చేయువాడు" అనే మాటలు దాన్ని గుర్తుచేస్తున్నాయి. రెండవదిగా న్యాయాధిపతులు 6–8 అధ్యాయాల్లో కనబడుతున్న మిద్యాను ఓటమి గురించి గుర్తు చేయబడినది.[8]

### వాగ్దాన శిశువు (9:6, 7)

> ఏలయనగా మనకు శిశువు పుట్టెను
> మనకు కుమారుడు అనుగ్రహింపబడెను
> ఆయన భుజముమీద రాజ్యభారముండును.
> ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు
> నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును.
> ఇది మొదలుకొని మితిలేకుండ దానికి వృద్ధియు క్షేమమును కలుగునట్లు
> సర్వకాలము దావీదు సింహాసనమును రాజ్యమును నియమించును
> న్యాయమువలనను నీతివలనను రాజ్యమును స్థిరపరచుటకు
> అతడు సింహాసనాసీనుడై రాజ్యపరిపాలన చేయును.
> సైన్యములకధిపతియగు యెహోవా ఆసక్తికలిగి దీనిని నెరవేర్చును.

యెషయా యిలా ప్రకటించాడు "ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజముమీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్ట బడును" (6 వచనం). ఇక్కడ "శిశువు" లేక "కుమారుడు" అనే మాటను హెబ్రీ భాషలో ముందుగా వుంచడం ద్వారా దాని ప్రత్యేకతను ఎత్తిచూపడం జరిగింది.[9] ప్రవక్త వుద్దేశం ప్రకారం ప్రభువు భారమంతయు ఆ శిశువు భుజస్కంధాలపై యుంటుంది. ఈ సందర్భంలో అతడు దావీదు సంతతి నుండి వచ్చే పరిపాలకుని గురించి చెప్పబడింది ఆ పరిపాలకుని గురించి వివరించడంలో వాడబడిన పరిభాషలో పదజాలం గమనించినట్లయితే దావీదు సంతతినుండి వచ్చే అతడు ఏదో సామాన్యమైన వ్యక్తి అన్నట్లు మనకనిపించదు. ఆయన శ్రేష్ఠమైన వాడు అని మాత్రము కనబడుతుంది.

"అతనికి పేరు పెట్టబడును" అనే పద సముదాయానికి ఎంతో ప్రాముఖ్యత యున్నది. "సామాన్యంగా బైబిల్లోని పేర్లు ఒకరి గుణలక్షణాలు అతని స్వభావం, నడవడి దానంతటిని సంక్షిప్తంగా వివరించడానికి వాడబడినవి. ..."[10] ఇదే విధానంలో యిక్కడ వాడబడిన నామములు మెస్సీయా ఘనతకు ఆపాదించబడినవి. ఈ వాక్యభాగంలో ఆయన కియ్యబడిన పేర్లను పరిశీలిద్దాం.

*ఆలోచనకర్త.* Terry Briley గారు ఈ మాటను "ఆలోచనకర్త యొక్క అద్భుతము అంటూ అనువదించడం మాటకు మాటగా సరైన అర్థంగా వున్నది అని అంటున్నాడు."[11] పాత నిబంధనలో "ఆశ్చర్యకరుడు" అనే మాట తరచుగా వాడబడింది.[12] ఆ మాట దేవునికి

సంబంధించినది, అసమాన్యమైన అద్భుతాలకు సూచనగా యున్నది. ఆ రోజుల్లో రాజులకు వున్న సలహాదారులు వారి సొంత జ్ఞానాన్ని ఉపయోగించుకున్నారు. అది ఎంతో తప్పు. మానవరీత్యా యిచ్చే సలహాలు దేవునికి సంబంధించిన జ్ఞానాన్ని కలిగివుండవు.[13]

*బలవంతుడైన దేవుడు.* ఈ అంశము శిశువు యొక్క దైవత్వాన్ని సూచిస్తుంది. 10:21లో అది దేవునికే ఆపాదించబడింది. ఇదే విధానమైన వివరణ మోషే యిస్తున్నాడు: "ఏలయనగా నీ దేవుడైన యెహోవా పరమదేవుడును పరమప్రభువునై యున్నాడు. ఆయనే మహాదేవుడు పరాక్రమవంతుడు భయంకరుడైన దేవుడు. ఆయన నరులముఖమును లక్ష్యపెట్టనివాడు, లంచము పుచ్చుకొననివాడు" (ద్వితీయోపదేశకాండము 10:17). కొంతమంది వ్యాఖ్యాన కర్తలు దీన్నేదో సామాన్యమైనదిగా వివరించాలని ప్రయత్నించారు; విఫలమైనారు.

*నిత్యుడగు తండ్రి.* Young అనే అతడు "తండ్రికి సంబంధించిన వివరణ అనేది నిత్యత్వపు మాటలతో నిర్వచించబడవలసినదేనని మెస్సీయా నిత్యుడగు తండ్రి" అని అంటున్నాడు.[14] పాత నిబంధనలో దేవుడు "తండ్రి" అని పిలువబడినాడు. తదుపరి 7 వచనాల్లో[15] ఆయన తండ్రితో పోల్చబడినాడు.[16] తండ్రి తత్వం క్రొత్త నిబంధనలో స్పష్టంగా చెప్పబడినది. ప్రాముఖ్యంగా ఆయన కుమారుడైన యేసు పెదాలనుండి వ్యక్తమవుతున్నది.

*సమాధానకర్తయగు అధిపతి.* మెస్సీయా యొక్క రాజ్యం శాంతికి ప్రతీకగా నిలుస్తుంది. పాత నిబంధనలో "శాంతి" అనేది ఎంతో ప్రత్యేకతను సంతరించుకొంటుంది. Walter Kaiser, Jr., అనే అతడు యిలా అంటున్నాడు, "*షాలేము* అనేది 'శాంతి' కంటే ఎక్కువ శ్రేష్ఠమైంది; ఈ మాట సంపూర్ణత లేక 'పరిపూర్తియైన' అనే అర్థాన్ని యిచ్చేదిగాను, 'గొప్ప ఆరోగ్యం,' 'సంపూర్ణ క్షేమం' " అనే పర్యాయ పదాలతో కూడుకొనియున్నది.[17] శాంతి అంటే సమస్యలేని స్థితికాదు గాని దేవుని సన్నిధిలో కూడుకున్నదే "శాంతియై" యున్నది. యేసు మరణించకముందు తన శిష్యులతో మాట్లాడిన మాటలు ఎంతో ఆదరణతో కూడుకొనియున్నాయి: "శాంతి మీ కనుగ్రహించి వెళ్లుచున్నాను; నా శాంతినే మీ కనుగ్రహించుచున్నాను; లోకమిచ్చునట్టుగా నేను మీ కనుగ్రహించుటలేదు; మీ హృదయమును కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి" (యోహాను 14:27). మనమెప్పుడైతే దేవునితో శాంతి సంబంధాలు కలిగి జీవిస్తుంటామో అప్పుడే మన తోటి మానవులతో సంబంధ బాంధవ్యాలు కలిగి జీవించగలము.

ప్రవచనం చెబుతున్న రీతిగా "ఇది మొదలుకొని మితిలేకుండ దానికి వృద్ధియు క్షేమమును కలుగును" (7 వచనం). దావీదు యొక్క సింహాసనం స్థిరపరచబడి నీతి న్యాయాలకు నిలయంగా నిలుస్తుంది. "ఇది మొదలుకొని నిరంతరము" ఎనిమిదవ శతాబ్దపు ప్రవక్తలకు ఆ దినాల్లో నీతి న్యాయాలు ఎంతో ప్రధానమైనవి, వారి శాంతి కాముకులుగావున్నారు.[18]

అతని రాజ్యము శాశ్వత రాజ్యముగా ఉంటుంది అంటు ప్రత్యేకించి చెప్పడానికిగల బలమైన ఋజువేమనగా "ఇశ్రాయేలులోని ఏ యితర రాజును గురించి యెషయా మనస్సులో లేదు" అని.[19] అంతేగాక అతడే "ఏకైక రాజు, రాజులందరి అంతమువరకు ఉండే రాజు"[20] అని. ఈ సందర్భంగా మనము మత్తయి సువార్తలో యేసు ఈ భూమిపై చేసిన పరిచర్యకు నిదర్శనముగా, సమముగా విరాజిల్లుచున్నది (మత్తయి 4:12-17).

సైన్యములకధిపతియైన ప్రభువుకున్న ఆసక్తి దీన్ని ద్విగుణీకృతం చేస్తుంది. దేవుని యొక్క ప్రణాళికలన్ని నెరవేరతాయి. ఎందుకంటే ఆయన అవి తప్పనిసరిగా నెరవేరతాయని మాటయిచ్చియున్నాడు.

సూచనలు

[1]John T. Willis, *Isaiah*, The Living Word Commentary on the Old Testament (Abilene, Tex.: ACU Press, 1980), 184-87. [2]Ibid., 187. [3]Jack P. Lewis, *The Major Prophets* (Henderson, Tenn.: Hester Publications, 1999), 48. [4]Ibid. [5]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 247. [6]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 100. [7]Edward J. Young, *The Book of Isaiah,* vol. 1, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1965), 325. [8]Motyer, 101. [9]హెబ్రీ వ్యాకరణములో మొదట క్రియా పదం దానిని అనుసరించి కర్త మరియు విశేషకం ఉంటుంది. [10]Young, 331.

[11]Terry Briley, *Isaiah,* vol. 1, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2000), 140. [12]1 దినవృత్తాంతములు 16:12–13, 24; యోబు 42:3; కీర్తనలు 78:32; 96:3; 98:1; 119:18, 129; 139:14; 145:5; యెషయా 28:29; యిర్మీయా 21:2. [13]యాకోబు 1:5తో యాకోబు 3:13–18ను పోల్చు. [14]Young, 339. [15]ద్వితీయోపదేశకాండము 32:6; కీర్తనలు 89:26; యెషయా 9:6; 63:16 (రెండుసార్లు); 64:8; యిర్మీయా 3:4, 19. (Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* [London: Oxford, Clarendon Press, 1972], 3.) [16]2 సమూయేలు 7:14; కీర్తనలు 68:5; 103:13; సామెతలు 3:12; యిర్మీయా 31:9; మలాకీ 1:6; 2:10. [17]Walter C. Kaiser, Jr., *Toward Old Testament Ethics* (Grand Rapids, Mich.: Academie Books, Zondervan Publishing House, 1983), 179. [18]చూడు యెషయా 1:17; 28:17; 42:1; 51:4, 5; 56:1; హోషేయ 12:6; ఆమోసు 5:15, 24; మీకా 6:8. [19]Oswalt, 248. [20]Ibid.

## వాక్య భాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

### ❖❖❖ ఇమ్మానుయేలు వచ్చినప్పుడు ❖❖❖ (9:1–7)

ఈ అధ్యాయంలోని మొదటి భాగమెంతో మనోహరంగా ఉంది, ఎంతో నిరీక్షణతో ఎంతో అర్థవంతమైన ప్రవచనాలుగా పాత నిబంధన అంతటిలో నిలిచియున్నాయి. దేశంమీదికి రాబోయే చీకటి రోజులు సమయాల గురించి ప్రకటిస్తూ యెషయా మెస్సీయా రాకను గురించిన ప్రవచనం ప్రస్తావిస్తున్నాడు. ఆయన రాకతో అంతకు ముందెన్నడు ఎరుగని పరిస్థితులు చోటుచేసుకుంటాయి అంటూ యెషయా అంటున్నాడు. మెస్సీయా రాకడకు సమయం ఆసన్నమవుతున్న కొలది 6వ వచనంలో మెస్సీయా అనేవాడు ఎలాంటివాడో అన్న వివరణ యివ్వబడింది: "ఆశ్చర్యకరుడు," "ఆలోచనకర్త," "బలవంతుడైన దేవుడు," "నిత్యుడగు తండ్రి సమాధాన కర్తయైన అధిపతి" (6 వచనం).

తానేం చెబుతున్నాడో యెషయా అర్థం చేసుకున్నాడా? బహుశ అర్థం చేసుకొనివుండడు. దైవికమైన ఒక వాగ్దానాన్ని బహిర్గతం చేస్తున్నానని యెషయాకు తెలుసు, కాని ఆ విధానమైన దాన్ని ఆ పరిధిలో గ్రాహ్యం చేసుకోవడం అతని జ్ఞానానికి మించిన విషయం. మనం ప్రకటన గ్రంథం 21 మరియు 22 అధ్యాయాలు చదివి గ్రాహ్యం చేసుకోవాలని ప్రయత్నించాము గాని అదేదో చూచాయిగా మాత్రమే అర్థం చేసుకోగలిగాం. మనమైతే అక్కడ చేరుకున్నప్పుడు

ఈ విధంగా చెబుతాం "పరలోకమనేది ఏలావుంటుందో అన్న సంగతిని పరిపూర్తిగా ఊహించుకోలేని స్థితిలోవున్నాను. ఈ రోజున వాగ్దానాల నెరవేర్పును చూస్తున్నాను – నేను నా మనస్సులో ఊహించుకున్న ఊహా చిత్రంకంటే యిది నూరంతలకంటే ఎక్కువ మనోహరంగా ఉంది."

యెషయా యొక్క ప్రవచనాన్ని ఒక దర్పణంగా తీసుకొని ఇమ్మానుయేలు రాకవల్ల మనం ఎంతో ఆనంద భరితులముగా ఉన్నామో ఊహించుకుందాం. ఆయన రాక గురించి యెషయా ఎలా అభివర్ణించాడు?

*అతడేమంటున్నాడంటే అతని ప్రత్యక్షత వలన చీకటి వెలుగుమయంగా అవుతుందని.* యెషయా ఇంకా ఏమనుచున్నాడంటే, "చీకటిలో నడుచు జనులు గొప్ప వెలుగును చూచుచున్నారు మరణచ్ఛాయగల దేశనివాసులమీద వెలుగు ప్రకాశించును" (2 వచనం). ఈ వాక్య భాగం యేసుతో నెరవేరింది అంటూ మత్తయి (మత్తయి 4:12–16) యేసు యొక్క సందేశాన్ని ఎవరు అంగీకరిస్తారో సత్యమనే వెలుగు ప్రజలపై ఉదయిస్తుంది. అష్షూరు వలన కలిగిన చీకటిమయమైన భయంకర నాశనాన్ని నఫ్తాలి, జెబూలూను రుచి చూచారు, కాని ఇమ్మానుయేలు రాక వలన వారు నూతన శకములోనికి ప్రవేశించారు. మెస్సీయా రాక ఒక నూతన యుగాన్ని తెస్తుంది.

అదొక వెలుగు యుగంగా విరజిల్లుతుంది, దాంతో ప్రేమ, జ్ఞానము, సత్యము తోడుగా వుంటాయి. యోహాను తన మాటల్లో ఈ గుణలక్షణాలను గూర్చి యిలా ప్రస్తావించాడు, "చీకటి అతని కన్నులకు గ్రుడ్డితనము కలుగజేసెను గనుక తానెక్కడికి పోవుచున్నాడో అతనికి తెలియదు" (1 యోహాను 2:11).

*ప్రవచనం ప్రకారంగా చూచినట్టయితే శ్రమను శాంతియుతంగా మార్చడానికేనని అర్థమవుతుంది.* యుద్ధ సమయం దాటి పోయింది. యెషయా యిలా అంటున్నాడు, "మిద్యాను దినమున జరిగినట్లు వాని బరువు కాడిని విరిచియున్నావు. వాని మెడను కట్టు కఱ్ఱను వాని తోలువాని కొరడాలను విరిచియున్నావు. యుద్ధపుసందడిచేయు యోధులందరి జోళ్లను రక్తంలో పొరలింపబడిన వస్త్రములును అగ్నిలో వేయబడి దహింపబడును" (4, 5 వచనాలు). మిద్యాను యుద్ధము హోరాహోరిగా చెలరేగింది. ఈ పోరాటంలో మిద్యాను నడుము మరీ తిరుగులేకుండ శాశ్వతంగా విరువబడింది. ఈ యుద్ధంతో మిద్యానీయుల పీడ విరుగడైంది. మెస్సీయా రాకతో ఆత్మీయ యుద్ధాలన్ని అంతరించిపోతాయి. యుద్ధానికి ప్రతిగా శాంతి సామరస్యం చేస్తుంది. మెస్సీయా కూడ "సమాధాన కర్త" అన్న ప్రశంశతో శాంతి కాముకునిగా విలసిల్లుతాడు (6 వచనం).

*ఆయన రాక సంతోషానందాలతో ప్రజల హృదయాలను నింపుతుంది.* శాంతి సంతోషాన్ని వెంబడించాలని మనం కోరుకుంటాం మరియు రాబోవు వెలుగులో ఆనందం అనుసరిస్తుంది. అదే జరగాల్సిన విషయం. యెషయా యిలా అంటున్నాడు, "నీవు జనమును విస్తరింపజేయుచున్నావు వారి సంతోషమును వృద్ధిపరచుచున్నావు కోతకాలమున మనుష్యులు సంతోషించునట్లు దోపుడుసొమ్ము పంచుకొనువారు సంతోషించునట్లు వారు నీ సన్నిధిని సంతోషించుచున్నారు" (3 వచనం).

ఇక్కడ రూపుదిద్దుకుంటున్న ఆనందోత్సాహాలు ఎలా అభివర్ణించబడినాయంటే, విస్తారమైన కోత సమయంలో ప్రజల హృదయాల నిండా నిండారు ఆనందోత్సాహాలతో మరియు

యుద్ధానంతరం విస్తారమైన కొల్ల సొమ్ముపంచుకునే వారితో కనబడే ఆనందోత్సాహాలతో పోల్చబడింది. చదువరికి ఎంతో అర్థవంతమైన ఉదాహరణలను ఆత్మ దేవుడు వాడుచున్నాడు. ఎవరైతే తరానికి దగ్గరగావున్నారో మరియు ఎవరైతే యుద్ధ సన్నద్ధులైయున్నారో వారిని ఎవరో యిలా అడుగుచున్నారు, "మీ సంతోష సమయాలు ఎప్పుడు?" అందుకని వారు "కోత సమయంలో ధనాన్ని సేకరించి రాబోయే అనేక నెలల వరకు కొట్లలో కూర్చుకున్న తరువాత మాత్రమే" మరియు "యుద్ధంలో విజయమొంది, శత్రువులను హతమార్చి ఆ తర్వాత కొల్ల సొమ్మునుండి ప్రతివారికి బహుమానాలు తీసుకొని వచ్చింతర్వాతనే" అంటూ ప్రత్యుత్తరమిస్తున్నారు. ఈ ద్వంద సంతోషాలకంటే అత్యధికమైన సంతోషంతో కూడిన లక్షణాలు మెస్సీయా వచ్చినప్పుడు కనిపిస్తాయి.

*అన్నిటికంటే ప్రాముఖ్యమైన విషయమేమంటే, ఆయన రాకతో మానవ చిత్తము దేవుని చిత్తంగా మారిపోతుంది.* దేవుని చిత్తానికి అనుగుణంగా ప్రజలను ఇమ్మానుయేలు నడిపిస్తాడు. అలాంటప్పుడు మెస్సీయాను గురించి యెషయా యొక్క వర్ణనలో యిదొక మనోహరమైన వర్ణణ అని చెప్పవచ్చు (6, 7 వచనాలు).

ఈ సందేశం యెషయా దినాల్లో వారికి ఎలా వర్తించినదో ఈ రోజున మనకు కూడ వర్తిస్తుంది, ఆయన మన రాజుగా ఉంటాడు, ఎందుకంటే, ప్రభుత్వాన్ని దేవుడే స్వయంగా తన భుజస్కందాలపై నిర్వహిస్తున్నాడు కాబట్టి, ఆయనే మన ఆలోచన కర్త, గతంలో మనమెన్నడు నడిపింపబడని రీతిగా ఆయన మిమ్ములను నడిపిస్తాడు. మనమెన్నడు కని విని ఎరుగని నాయకునిలా మనకతడు కనిపిస్తాడు. ఆయన మన నిత్యుడగు తండ్రి ఎందుచేతనంటే ఆయన పరిపాలనకు అంతములేదు – ఆయన ప్రభుత్వం విస్తరించి అభివృద్ధి చెందుతుంది. దావీదు సింహాసనాన్ని హెచ్చింపజేస్తుంది. ఆయన రెండవ దావీదు, ఆ మొదటి దావీదు కంటే అతిశ్రేష్ఠమైనవాడు, అంతకంటే గొప్ప రాజ్యాన్ని కలిగియున్నాడు. ఆయనపై దేవుని హస్తం నిలిచియుంటుంది.

ఇంతగొప్ప బహుళార్థ సూచక ప్రవచనంతో యెషయా మరణించాడు, తన శేష జీవిత మంతటిలో అతడు దీన్ని గురించే ఎదురుచూచాడు, ధ్యానించాడు, కాని అతడు దాన్ని పూర్తిగా దర్శన ప్రాయంగా కళ్ళార చూడలేక పోయాడు.

యెషయావలె కాకుండ ఈ రోజున మనం మెస్సీయా తరంలో జీవిస్తున్నాం. అతనికి లేని ఆధిక్యత అవకాశం అనుభవిస్తున్నాం. ఈ నూతన తరం ప్రాముఖ్యమైంది, దాంట్లో మనం పాలుపంపులు కలిగి ఆహా యిదెంత మహిమోన్నితమైన యుగం, ఇదొక వెలుగు శాంతి, సామరస్యాలకు ఆనందోత్సాహలకు నిలయం, ప్రత్యక్షంగా దైవ నాయకత్వంలో మనుగడ సాగిస్తున్న కాలం సుమా! మనమెంత ధన్యులమో మీరు ఊహించారా? ఈ ఆశీర్వాదాలను మనం మన మేలుకోసం మన జీవితాల్లోకి ఆహ్వానిద్దాము? మనమేదో ఒక క్రొత్త దినం కోసం ఎదురుచూస్తూ ప్రార్థించే పనేలేదు; కాని దేవుడిచ్చిన ఈ దినాన్నే మనం ఆశీర్వాదంగా పుచ్చుకుందాం!

### ❖❖❖ గొప్ప వెలుగు ❖❖❖
### (9:1, 2)

యెషయా 9:1 ఎంతో ప్రఖ్యాతి చెందిన వాక్య భాగం అది. అందులో నిరీక్షణా సందేశం ఎంతో మనోహరంగా సంక్షిప్త పరచబడింది:

> అయినను వేదనపొందిన దేశముమీద మబ్బు నిలువ లేదు పూర్వకాలమున ఆయన జెబూలూను దేశమును నఫ్తాలి దేశమును అవమానపరచెను అంత్యకాలమున ఆయన సముద్ర ప్రాంతమును, అనగా యొర్దాను అద్దరిని అన్యజనుల గలిలయ ప్రదేశమును మహిమగలదానిగా చేయుచున్నాడు. చీకటిలో నడుచు జనులు వెలుగును చూచుచున్నారు మరణచ్ఛాయగల దేశనివాసులమీద వెలుగు ప్రకాశించును.

"జెబూలూను మరియు నఫ్తాలి దేశము ..." ఉత్తర పాలస్తీన ప్రాంతంలో ఆయా భూభాగాల్లో విస్తరించియున్న దేశము. ఈ భాగం ద్వేషపూరితంగా మారింది. తిగ్లత్పిలేసెరు క్రీ.పూ. 733 ఇశ్రాయేలులోని ఒక భాగాన్ని జయించినప్పుడు జెబూలూను నఫ్తాలి దాంతో పాటు యింకా యొర్దాను పరిసర ప్రాంతాలు కలసి అతని హస్తగతమయ్యాయి (2 రాజులు 15:29). ఇశ్రాయేలు భారినుండి తన యూదాను రక్షించాలంటూ, యూదా రాజైన ఆహాజు తిగ్లత్పిలేసెరు (చేతులు తడిపాడు)నకు భాగా డబ్బు యిచ్చాడు, అందుచేత తిగ్లత్పిలేసెరు ఈ ఇశ్రాయేలు భూభాగాన్ని ఎంచుకున్నాడు. ఏదిఎలావున్నా దేవుడు చెప్పినదేమనగా ఒకనాడు యిది ప్రపంచ వ్యాప్తంగా గొప్ప భాగంగా నిలిచిపోతుంది.

యెషయా యిలా అంటున్నాడు, "చీకటిలో నడుచు జనులు వెలుగును చూచుచున్నారు మరణచ్ఛాయగల దేశనివాసులమీద వెలుగు ప్రకాశించును" (2 వచనం). ఇది రెండు విధాలుగా అర్థం చేసుకోవచ్చు. ఈ వాక్య భాగం వారు చెరనుండి తిరిగి వస్తున్న సందర్భాన్ని గురించి బహుశ మాట్లాడుతూ యుండవచ్చు. క్రీ.పూ. 536లో ఉత్తర రాజ్యంనుండి కొందరు తిరిగి యింటికి రావడం ప్రారంభించారు మరియు దక్షిణ రాజ్యంనుండి జెరుబ్బాబేలు చెరనుండి కొందరు తిరిగివస్తున్నారు.

మరొక వాస్తవమేమంటే యెషయా క్రీస్తు గురించి మాట్లాడుచున్నాడు, జెబూలును, నఫ్తాలి ప్రాంతం గలిలయ సముద్రానికి ప్రక్కనేయున్నది. అదికూడ యేసు కాలంనాటి పరిసర ప్రాంతం. యేసు నజరేతులో పెరిగి, పెద్దవాడయ్యాడు. గలిలయ సముద్రతీర ప్రాంతంలో నడిచాడు. ఆయన పరిచర్య అంతా గలిలయలోని కపెర్నహూములోనే కొనసాగింది. ఈ ప్రజలు కొన్ని ఆటంకాలు, సమస్యలు ఎదుర్కొన్నప్పటికి, భవిష్యత్‌లో ఒక రోజు ఈ ప్రాంతం ప్రపంచమంతటిలో ఎంతో ప్రాముఖ్యమైన, శోభాయమానమైన ప్రాంతంగా విలసిల్లబోతుంది.

ఈ విషయంలో మత్తయి ఈ ప్రాంతాన్ని అభివర్ణిస్తూ యిలా అంటున్నాడు:

నజరేతు విడిచి జెబూలూను నఫ్తాలి యను దేశముల ప్రాంతములలో సముద్రమందలి కపెర్నహూమునకు వచ్చి కాపురముండెను. - జెబూలూను దేశమును, నఫ్తాలిదేశమును, యొర్దానుకు ఆవలనున్న సముద్రతీరమున అన్యజనులు నివసించు గలిలయయు చీకటిలో కూర్చుండియున్న ప్రజలును గొప్ప వెలుగు చూచిరి. మరణ ప్రదేశములోను మరణ చ్ఛాయలోను కూర్చుండియున్నవారికి వెలుగు ఉదయించెను అని ప్రవక్తయైన యెషయాద్వారా పలుకబడినది నెరవేరునట్లు (ఈలాగు జరిగెను) (మత్తయి 4:14-16).

క్రీస్తును గురించి ప్రస్తావించబడిన భాగం యెషయా గ్రంథంలోని 9వ అధ్యాయం మాత్రమే.